### ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు...

ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. .


# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 17-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 05 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఐపీఎల్-2025 షెడ్యూల్ విడుదల...

ఈ వేసవిలో మాంచి క్రికెట్ విందు అందించేందుకు ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) నయా సీజన్ వస్తోంది. ఐపీఎల్-2025 షెడ్యూల్ ను బీసీసీఐ నేడు విడుదల చేసింది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ మ్యాచ్ లు జరగనున్నాయి. ఈ సీజన్ తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్ కతా నైట్ రైడర్స్ తలపడనున్నాయి.

## తప్పులు చేద్దాం అని చెప్పేవాళ్లే

# ఎక్కువయ్యారు

- అలాంటి అధికారులు ఇప్పుడు కనిపించడంలేదు - హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమం
- లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అప్పట్లో అధికారులు నేతలకు దిశానిర్దేశం చేసేవారని వెల్లడి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి16 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రాసిన లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ గా, మండలి సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు సీఎంగా అనేకమంది అధికారులను చూస్తూ వస్తున్నానని తెలిపారు. అప్పట్లో అధికారులు ప్రజల మధ్యనే గడిపేవారని అన్నారు. ప్రజాసేవ దిశగా నాయకులకు ఆ అధికారులు దిశానిర్దేశం చేసేవారని వివరించారు. ప్రజలను ఆనందింపజేసేందుకు నేతలు అనేక హామీలు ఇస్తుంటారని, కానీ ఆ హామీల సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లను వివరించి నేతలను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అలాంటి అధికారులు కనిపించడంలేదని విచారం వ్యక్తం చేశారు. తప్పు చేయొద్దు అని చెప్పేవాళ్లకంటే... మూడు తప్పులు చేద్దాం అని చెప్పేవారే ఎక్కువగా ఉన్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కొత్త అధికారులు సీనియర్లను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు ఏసీ గదుల్లో ఉంటే పాలన ముందుకు వెళ్లదని, అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని హితవు పలికారు.

## భారత్‌కు అందిస్తున్న 21 మిలియన్

# డాలర్ల సాయం నిలిపివేత

- మోదీ-ట్రంప్ సమావేశమైన కొన్ని రోజులకే భారత్‌కు భారీ షాక్ ఇచ్చిన అమెరికా
- బంగ్లాదేశ్‌కు అందిస్తున్న 29 మిలియన్ డాలర్ల సాయం కూడా కట్
- మరికొన్ని దేశాలకు కూడా సాయం నిలిపివేత



ఫిబ్రవరి16 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లాదేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో ఓటరు శాతాన్ని పెంచేందుకు ఇప్పటి వరకు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్స్ (డీవోజీఈ) తాజాగా ప్రకటించింది. అలాగే, బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్ష్యంతో కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఈ గ్రాంట్‌ను అందిస్తోంది. డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలుమార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌కు అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకు కూడా సాయం నిలిచిపోనుంది.

## నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్

# సర్కారులో చలనం లేదు

- ఏపీ రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతోందన్న కేటీఆర్
- మూడు నెలలుగా తరలించుకుపోతోందని ఆరోపణ
- కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం

6



## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో

# తొక్కిసలాట..



- కుంభమేళా దగ్గర పడుతుండటంతో పెరిగిన రద్దీ
- రైలు కోసం ప్రయాణికులు పోటెత్తడంతో తొక్కిసలాట
- మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గత సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకుంటుండటంతోసందర్శించేందుకు భక్తులు పోటెత్తడంతో ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుంది. తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొక్కిసలాటలో పలువురు మృతి చెందినట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. రద్దీని అంచనా వేశామని, అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నతస్థాయి విచారణకు ఆదేశించినట్టు తెలిపింది.

## తెలుగు సినీ చరిత్రలో కృష్ణవేణిది ఓ ప్రత్యేక అధ్యాయం

- నటి కృష్ణవేణి మృతి వ్యక్తిగతంగా తమకు తీరని లోటని వ్యాఖ్య
- ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడి
- కృష్ణవేణి కుటుంబానికి సానుభూతి తెలియజేసిన బాలకృష్ణ

**హైదరాబాద్, ఫిబ్రవరి16 నటిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా తెలుగు సినీ చరిత్రలో కృష్ణవేణిది ఓ ప్రత్యేక అధ్యాయమని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. కృష్ణవేణి బహుముఖ ప్రజ్ఞాశాలి అని చెప్పారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు గారి నటజీవితానికి బాట వేసిన కృష్ణవేణి శివైక్యం చెందడం బాధాకరమని అన్నారు.**

'మన దేశం' లాంటి గొప్ప చిత్రాలు నిర్మించి సమాజంలో ఉన్నత విలువలను పెంచడానికి ఆమె కృషి చేశారని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఎన్నో అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలలో, అంతకుముందు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలలో కృష్ణవేణిని ఘనంగా సత్కరించామని గుర్తుచేశారు. కృష్ణవేణి మృతి వ్యక్తిగతంగా తమకు తీరని లోటు అని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కుటుంబ సభ్యులకు నందమూరి బాలకృష్ణ సానుభూతి తెలిపారు.



## బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్..

### - ఆదివారం వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు




- వారం రోజులుగా ఇదే పరిస్థితి అంటూ వ్యాపారుల ఆవేదన
- అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గని వైనం
- మటన్, చేపలకు పెరిగిన డిమాండ్

బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో తెలంగాణలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. ఆదివారం పూట కిటకిటలాడే చికెన్ సెంటర్లు ఈ రోజు మాత్రం వెలవెలబోతున్నాయి. అయినప్పటికీ చికెన్ ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ప్రతీ ఆదివారం బిజీబిజీగా గడిపే చికెన్ సెంటర్ వ్యాపారులు ఈ వారం ఖాళీగా కనిపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ తినడానికి ధైర్యం చేయడంలేదు. ఆదివారం కావడంతో మటన్, చేపలు కొనుగోలు చేస్తున్నారు.ప్రజల్లో బర్డ్ ఫ్లూ భయం పెరుగుతున్నా చికెన్ ధరల్లో మాత్రం మార్పు కనిపించడంలేదు. కిందటి వారం కేజీ చికెన్ రూ.220 నుంచి రూ.240 ఉండగా.. ఈ రోజు హైదరాబాద్, విజయవాడలో రూ.220, చిత్తూరులో రూ.160 కి అమ్ముతున్నారు. చికెన్ అమ్మకాలు పడిపోవడం, గిరాకీ పెరగడంతో చేపల వ్యాపారులు రేట్లు పెంచి అమ్ముతున్నారు.

## మేడ్చల్ లో దారుణం...

- నడిరోడ్డుపై యువకుడి హత్య
- అందరూ చూస్తుండగా యువకుడిని కత్తులతో పొడిచి చంపిన వైనం
- సొంత తమ్ముడే హత్యకు పాల్పడినట్టు గుర్తింపు



- కన్నీరుమున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు

హైదరాబాద్ శివారు మేడ్చల్ లో ఇవాళ పట్టపగలే దారుణం జరిగింది. దుండగులు నడిరోడ్డుపై ఓ యువకుడిని హత్య చేశారు. అందరూ చూస్తుండగానే కత్తులతో పొడిచి అంతమొందించారు. హత్య అనంతరం ఇద్దరు దుండగులు అక్కడ్నించి పరారయ్యారు. హత్యకు గురైన యువకుడిని ఉమేశ్ (25) గా గుర్తించారు. కుటుంబ వివాదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మద్యానికి బానిసైన సొంత తమ్ముడే హత్య చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఉమేశ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా, ఘటన స్థలిలో మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ హత్య వీడియోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరు



- కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు
- కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని విమర్శలు
- కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ పనులు చేపట్టిందని స్పష్టీకరణ

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ రెడ్డి పాలనను 9 నెలలకే అసహ్యించుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజల నమ్మరని అన్నారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి పనులు చేపట్టిందని ఈటల స్పష్టం చేశారు.

# రాచకొండ ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయండి

**- దర్గా చైర్మన్ ఎండి అక్బర్ అలీ,నైమ్ షరీఫ్,ఇమ్రాన్**


సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి16,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండలో హజ్రత్ గాలి షాహిద్ ఉర్సు ఉత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి నిర్వహిస్తున్నారు.ఈ ఉర్సు ఉత్సవాలకు గంధం 24 వ తారీకు గ్రామం నుండి ఊరి బయట వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి ఉర్సు దర్గాకు చేరుకుంటుంది.ఈ నేపథ్యంలో అధ్యక్షులు ఎండి అక్బర్ అలీ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రజలంతా జరుపుకోవాలని ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ,తదితరులు,పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఐలయ్య



రాజపేట,ఫిబ్రవరి16(నిజంచెపుతాం)రాజపేట మండలం కొత్తజాల గ్రామానికి చెందిన కాకల్ల ఇస్తారి కూతురు సాహితీ, పాతజాల గ్రామానికి చెందిన కందూరి కిష్టయ్య కుమారుడు రాజేష్ వివాహ వేడుక కార్యక్రమానికి ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్



రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, కల్లెం పాండు, దొడ్డి తిరుపతి,నంగి బాబు,కర్రె రమేష్ (వేచరేణి) తదితరులు పాల్గొన్నారు.

# మడేలయ్య దేవాలయానికి విరాళం అందించిన మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి16,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డి గూడెంలో మడేలయ్య దేవాలయాన్ని నిర్మిస్తున్నారు.ఈ నేపథ్యంలో మడేలయ్య దేవాలయానికి 20,000 ఇరవై వేల విరాళాన్ని అందజేశారు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా విద్యాసాగర్.విరాళాన్ని అందజేసినందుకు దేలయ కమిటీ వాళ్ళు సంతృప్తిని వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ,ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.

# ఉర్సు కరపత్రాలు ఆవిష్కరణ చేసిన ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి16,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండలో ఈనెల 24వ తేదీ నుండి రాచకొండ ఉర్సు ఉత్సాహాలు ప్రారంభం కాబోతున్నాయి.ఈ నేపథ్యంలో .ఉత్సవాలు,గంధం కార్యక్రమంలో పాల్గొనాలని నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ని ఆహ్వానించారు ఉర్సు ఉత్సవ కమిటీ నాయకులు ఫయాజ్,సోహెల్,ఇమ్రాన్,మైనార్టీ నాయకులు రహీం షరీఫ్,ఇలియాస్.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,చిలువేరు అంజయ్య(పాల),జక్కలి యాదయ్య యాదవ్,సురుకంటి జనార్దన్ రెడ్డి,రాచకొండ రమేష్ బాబు,చిలుకూరు శ్రీనివాస్,బద్దుల యాదగిరి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా చిత్రపటాన్ని గీసిన(ఆర్టిస్ట్) శ్రీనివాస్



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి16, (నిజం చెపుతాం). బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు (ఆర్టిస్ట్) మందుగుల శ్రీనివాస్ తన అభిమానాన్ని చాటుతూ పెన్సిల్ తో కేసీఆర్ చిత్రపటాన్ని గీసి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీనివాస్ ఎందరో ప్రముఖుల చిత్రాలను గీస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. పెన్సిల్ ద్వారా తను ఎందరివో ప్రముఖుల,రాజకీయ నాయకుల,క్రీడాకారుల చిత్రాలు గీస్తున్నాడు శ్రీనివాస్ తన ప్రతిభను అందరూ అభినంధిస్తున్నారు.

# నూతనంగా జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన ఊట్కూరు అశోక్ కు జ్ఞాపికను అందజేసిన సందీప్

ఆలేరు ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఉట్కూర్ అశోక్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి,చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసిన అయిలి సందీప్ గౌడ్,వీరితో పాటు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్,మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి మరియు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన సుంకే ప్రసాద్

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి16(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాదు వెల్లి గ్రామానికి చెందిన సుంకే కనకయ్య,రజితల కూతురు లాస్య వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకె ప్రసాద్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి. రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో ఏ పేదింటి ఆడబిడ్డ వివాహం జరిగిన ప్రసాద్ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నాడు. దీంతో గ్రామస్తులు ప్రసాద్ చేస్తున్న సేవాభావాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు డొంకన గణేష్ గౌడ్, బాలరాజు గౌడ్, చిర్ర రాజిరెడ్డి, పాండుగౌడ్, సుంకే



లింగయ్య, కటుకం జ్ఞానేశ్వర్, ఇంజ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఆదివారం సంత ప్రారంభించిన పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి

భూపాలపల్లి, ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం): భూపాలపల్లి ఏరియాలో ఇంతక ముందు 1000 కోటర్స్ మెయిన్ గేట్ దగ్గర ఆదివారం సంత నిర్వహించేవారు,గత కొన్ని నెలల క్రితం దాని ప్రక్కన రామప్పకాని ఏర్పాటు చేశామని. వారికి దూరమవుతున్న విషయాన్ని గమనించిన సింగరేణి యాజమాన్యం, రెండు కాలనీల మధ్యలో ఆదివారం సంతను వారికి అనుగుణంగా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తూ మాట్లాడుతూ సంతనూ ఉపయోగించుకుని కావాల్సిన తాజా కూరగాయలను పండ్లను కొనుక్కోవడానికి అనువుగా ఏర్పాటు చేయడమైనది అన్నారు . చుట్టుపక్కల రైతులకు డైరెక్ట్ గా వచ్చి అమ్ముకునే విధంగా వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సంతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన యూనియన్ నాయకులు మోట పలుకుల రమేష్, విజేందర్, రామచందర్, లకు కాలనీవాసులు



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, యూనియన్ నాయకులు పోశం, సత్యనారాయణ, లింగయ్య, కరీముల్లా, శ్రీను, సదానందం, పర్వతా, కాలనీ వాసులైన, కళ్యాణ్, సందీప్, సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ధరల స్థిరీకరణ మార్కెట్ కేంద్రాలు చేపట్టాలి



**- పౌరసంక్షేమసంఘం**


కాకినాడ, ఫిబ్రవరి 16 (నిజం ప్రతినిధి):వంట నూనె మొదలుగా ప్రతి నిత్యావసర వస్తువు ధర గంటకో రకంగా రోజుకో రేటు పెరుగుతుండడం వలన సగటు వినియోగ దారుల ఆర్థికఅవస్థలు తీవ్రతరమవుతున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. గత నాలుగు నెలల నుండి నూనెతో బాటుగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపాయి మారకం విలువ తగ్గిపోవడం వలన ద్రవ్యోల్బణంతో రేట్లు మరింత పెరుగు తున్నాయన్నారు. దిగుమతి సుంకం అధికం కావడం వలన సామాన్యులకు ధరలు అందుబాటు లోకి రావడం లేదన్నారు. చమురు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ వాటిపై జి ఎస్ టి తగ్గించక పోవడం విద్యుత్ భారాలు రోడ్డు రవాణా రైల్వే ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఎక్కువవ్వడం వలన నిత్యావసరాల రోజువారీ ఆహార వస్తువుల ధరలు ప్రతి నెల పెరుగుతూనే ఉన్నాయన్నారు. పెరిగిన ధరలతో ఆహార వస్తువుల రేట్లు పెంచుతుండడం వలన విక్రయం తగ్గిపోతున్న కారణంగా కల్తీ సరుకు లు వినియోగిస్తున్న దుస్థితి ఎక్కువయ్యిం దన్నారు. అధిక ధరలు వెచ్చించలేక నాణ్యత కరువైన ఆహారంతో కొనుగోలు శక్తి కోల్పోతున్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ధరల స్థిరీకరణ చేపట్టాలని ప్రతి మార్కెట్ లో ప్రభుత్వ ధరలకు అమ్మకాలు చేసే కేంద్రాలు ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేస్తూ పత్రికలకు ప్రకటన విడుదల చేసారు. ధరల పెరుగుదల తీరుపై ప్రజలతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు.

# తండ్రిని మించిన తనయుడు అతడే రాకేష్ వర్మ

బాపట్ల (నిజ%శీ%చెపుతాం)బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అంటే సేవ, అభివృద్ధి ప్రదాత.ఎమ్మెల్యే కంటే ముందుగా వేగేశనఫౌండేషన్ తరపున,తన పరిశ్రమల ద్వారా ఎంతోమందికి సుపరిచితులు. సేవా కార్యక్రమాలు చేయడంలో ఆ చేయి కొదవలేదు అలాంటి ఆయన కుమారుడు రాకేష్ వర్మ తండ్రి రాజకీయాల్లో వచ్చిన తర్వాత అటు వ్యాపారపరంగా కానీ ,ఇటు వేగశన ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలు గాని తనదైన శైలిలో తండ్రికి మించి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడటంలో అతిశయోక్తి లేదు .ఎవరికైనా అనారోగ్యం పరంగా కానీ , పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ , గుడి నిర్మాణాల్లో సహాయం కానీ తనదైన రీతిలో తండ్రిని మించి చేస్తున్నాడనటంలో అతిశయోక్తి లేదు. వేగశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి, బాపట్ల జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరమును రాకేష్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించటం, వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ పట్ల, వృద్ధుల పట్ల అతడు చూపించిన ఆప్యాయత వచ్చిన ప్రతివారు తండ్రిని మించిన తనయుడుని వచ్చిన వారు మాట్లాడు జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు , ప్రజలు పాల్గొనడం జరిగింది

# విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేత...

తొర్రూరు ఫిబ్రవరి 16 (నిజం చెప్పుతాం) యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులకు ఆదివారం బహుమతులను అందజేశారు. బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి ఆర్జేఆర్ఎం డిగ్రీ కళాశాల మరిపెడ బాలికలు, ద్వితీయ బహుమతి చిన్న గూడూరు గ్రామ బాలికలు, గెలుచుకున్నారు.బాలుర వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి మహబూబాబాద్ విద్యార్థులు, ద్వితీయ బహుమతి వెలికట్ట విద్యార్థులు గెలుచుకున్నారు. 200 మీటర్ల పరుగు పందెం బాలికల విభాగంలో జె.నిఖిత, ద్వితీయ ఎస్. బబ్లీ, బాలుర విభాగంలో ఈ.సిద్దు, ద్వితీయ జి. రాజేష్ బ్యాట్మెంటన్ బాలుర బి.వివేక్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.విజేతలకు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని క్రీడా విభాగాలలో మంచి నైపుణ్యాన్ని సాధించడానికి ఈ గ్రామీణ ప్రాంత క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.క్రీడ నిర్వాహకులు మరియు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ నేటి యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అలాంటి యువతను ప్రోత్సహించి వారి యొక్క నైపుణ్యాన్ని వెలికితీయడం కొరకు నెహ్రూ యువ కేంద్రం వారికి అన్ని విధాలుగా



అవకాశాలను కల్పిస్తూ మున్ముందు ఎన్నో కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి వారి యొక్క ప్రతిభ కనబరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మల్లయ్య, జలకం శివకుమార్, భాస్కర్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 16 :- ఉభయగోదావరి జిల్లాలను వణికిస్తున్న బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలని పి ఎం పి వైద్యులు కుమార యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ వ్యాధి కోళ్లు తదితర పక్షి జాతులకు వస్తుందని అన్నారు. వాతావరణంలో వేడి పెరిగితే దీని ప్రభావం పూర్తిగా నియంత్రణలోకి వస్తుందన్నారు. ఇది మనుషులకు వచ్చే వ్యాధి కాదని అన్నారు. ఈ వ్యాధి సోకిన కోళ్లు నుంచి ఇతర కోళ్ళకు త్వరగా వ్యాపిస్తుందని అన్నారు. బాగా ఉడికించిన కోడి మాంసం ,గుడ్లు మాత్రమే తీసుకోవాలని అన్నారు. కోళ్ల ఫారాలకు దూరంగా ఉండాలని కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుచున్న వారిపై దాడి, 14మంది అరెస్ట్, రు.1,21,050/- నగదు స్వాధీనం...




కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామం నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 16 :-సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామములో డొక్కా సీతమ్మ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్న వారిపై సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ , తన సిబ్బంది తో ఈరోజు ది.16.02.2025 తెల్లవారుజామున 02.30 %గావీ% సమయంలో దాడి చేసి, 14 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి రు.1,21,050/- రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సామర్లకోట సీఐ ఏ. కృష్ణ భగవాన్.

# కాకినాడలో తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 16:- కాకినాడ సిటీ.12వ డివిజన్ స్వర్ణాంధ్ర కోలనీలో టిడికో గృహాల వద్ద తెల్లవారుజామున మూడు గంటల నుండి జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో కాకినాడ పోర్ట్ సిఐ సునీల్ కుమార్ సమక్షంలో ప్రత్యేక బలగాలతో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేశారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో ఇల్లీగల్ గా వ్యవహరిస్తున్న గృహాలను గుర్తించి వారిని గోప్యంగా ఉంచి పద్ధతులు మార్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. రికార్డ్స్ లేని టూవీలర్ వెహికల్స్ ను సీజ్ చేసి పోర్టు పోలీస్ స్టేషన్కు తరలించారు. కొన్ని గృహాలలో హిజ్రాలు అద్దెకు ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న హిజ్రాలను అడిషనల్ ఎస్పీ మరియు సిఐ లు హెచ్చరికలు జారీ చేసి వార్నింగ్ ఇచ్చారు.

# ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపిద్దాం: ఎమ్మెల్యే చినరాజప్ప



కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం సామర్లకోట నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 16 :-ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ ప్రతినిధి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పట్టభద్రులకు పిలుపునిచ్చారు.ఆదివారం సామర్లకోట పట్టణంలోని 17, 18 వార్డులో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పెద్దాపురం ఎమ్మెల్యే రాజప్ప పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, మాజీ భీమేశ్వర ట్రస్ట్ బోర్డు చైర్మన్ కంటే జగదీష్ మోహన్, కౌన్సిలర్స్ బలుసు వాసు, పిల్లాడి సత్యవతి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజల హక్కుగా కాపాడాలని 23 న కాకినాడలో సదస్సు

**- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు**

**- మన సహజ వనరులను అదానీ, అంబానీ లకు దోచి పెడుతున్న పాలకులు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగ ప్రభాకర్**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) ఫిబ్రవరి 15: -మన చమురు, సహజ వాయువు ఖనిజాలు ప్రకృతి వనరుల పై ఏపీ ప్రజల హక్కుగా కాపాడుకోవాలని కోరుతూ ఈ నెల 23 న కాకినాడ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు ఆదివారము ఉదయం స్థానిక ఎస్టీయూ భవన్ లో సీపీఐ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రన్ని ఆదుకోవాలంటే గ్యాస్ వాటా కోసము అందరం ఉద్యమించాలని అన్నారు కాకినాడ సముద్ర తీరంలో ఏర్పడిన చమురు గ్యాస్ నిక్షేపలు మన గ్యాస్ మన రాష్ట్రానకే దక్కాలని అప్పుల్లో వున్నా రాష్ట్రం అభివృద్ధి సాధించడానకి గ్యాస్ వాటా కోసం అన్ని రాజకీయ పార్టీలు వివిధ ప్రజాసంఘాలు ఏకమై పోరాటం చేయాలని పిలుపు నిచ్చార కాకినాడ కు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుండి 2024, జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమయింది. క్రిష్ణా గోదావరి బేసిన్ లో గ్యాస్ తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందిని ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయి.ని ఆయన అన్నారు మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్థికాభివృద్ధి కి చాలా కీలకమైనదన్న విషయం అందరకు తెలిసిందేనని అన్నారు ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా స్థానికంగా లభ్యమయ్యే సహజవనరులను ఉపయోగించుకునే హక్కు ఆప్రాంతానికే వుంటుందనేది సహజ న్యాయ సూత్రం. సహజవనరులు ఏ రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రానికి ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని 12 వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందిని ముప్పాళ్ల అన్నారు . మన అవసరాలు తీర్చకుండానే 1500 కి.మీ. దూరానవున్న గుజరాత్, మహారాష్ట్ర కు మన తీరం నుండి గ్యాస్ ను అక్రమంగా తరలిస్తూ ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతానికి న్యాయమైన గ్యాస్ కేటాయింపుల కోసం , న్యాయమైన ధర కోసం, న్యాయమైన 50 శాతం లాభం వాటా కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తీవ్రంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. అయినా గ్యాస్ కేటాయింపులు, ఆదాయం లో సగం పొందలేకపోయాం. అన్నారు గోదావరి కృష్ణ బేసిన్ లో ఈ నిక్షేపాలు 70000 చ.కి మీ విస్తీర్ణంలో వ్యాప్తించి ఉన్నాయిని అన్నారు ప్రముఖ ఆయిల్ సహజ వాయువు ఉత్పత్తి దేశమైన కువైట్ కన్నా మన దేశం లోనే బాంబే హై కన్నా మన గోదావరి బేసిన్ లోన్ ఎక్కువ నిల్వలు ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి అని ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు 23 న జరగ తలపెట్టిన సదస్సు ను ఉపాధ్యాయులు విద్యార్థులు కార్మికులు రైతులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ మన తీర ప్రాంతంలో ఉన్న సహజ వనరులను పాలకులు బడా కార్పొరేట్ కంపెనీలు దాసోహం చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర భూభాగం నుండి వేల కిలోమీటర్ల పైపు లైన్ ద్వారా రాష్ట్ర వెలువలకు తరలించే క్రమంలో పలు పర్యాయాలు గ్యాస్ లీకేజీ అయ్యి ప్రజలు పశువుల ప్రాణాలు కోల్పోతున్నారని పంటలు తోటలు నాశనం అవుతున్నాయని ఆయన ఆరోపించారు మన గ్యాస్ మనకే దక్కాలని చేస్తున్న పోరాటాన్ని ముందుకు తీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఇంకా ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ప్రముఖ విద్యావేత్తలు ఆలపాటి శ్రీనివాస్, కె ఆదినారాయణ మూర్తి, చింతపల్లి సుబ్బారావు, పి సుబ్బరాజు, నక్క కిషోర్, జానీ మాస్టర్ సీపీఐ నాయకులు పి సత్యనారాయణ, అన్నవరం సీపీఐ జిల్లా నాయకులు శాఖ రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

# నగరం లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవులు విస్తృత ప్రచారం

**- సర్వత్రా సానుకూల స్పందన**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 16బీ- ఫిబ్రవరి 27 న జరుగబోతున్న తూర్పు-పశ్చిమ గోదావరి పట్టభద్రుల నియోజకవర్గం లో యుటిఎఫ్ మరియు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్, ప్రజా సంఘాల బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు శని, ఆది వారాల్లో నగరం లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నగరంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న పట్టభద్రులను కలుసుకుని శాసన మండలిలో పిడిఎఫ్ కృషి ని వివరించారు. అధికార, ప్రతిపక్షాల వైపు కాకుండా పిడిఎఫ్ నిరంతరం ప్రజాపక్షం నిలబడుతుందన్నారు. 2007 శాసనమండలి పునరుద్ధరణ జరిగినప్పటినుండి ఇప్పటివరకు 17 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలికే వన్నె తెచ్చారని తెలిపారు. ఆదివారం ఉదయం నగరంలో వివిధ ప్రాంతాల్లో వాకర్స్ ను కలుసున్న రాఘవులు తన ఉద్యమ నేపథ్యాన్ని స్వయంగా తానే తెలియచేయడం పలువురిని ఆకర్షించింది. ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) స్థానంలో ఆయనను ప్రతిపాదించారని రాఘవులు చెప్పగానే పలువురు వెన్నుతట్టి విజయం పట్ల భరోసా కల్పించారు. కాకినాడ నగరం పరిసర ప్రాంతాల్లో ఉద్యోగ , ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్, మహిళలతో పాటు ముఖ్యంగా నిరుద్యోగ పట్టభద్రులు దిడ్ల వీర రాఘవులు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో రాఘవులు తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పలివెల వీరబాబు, కె. సత్తిరాజు, మలక వెంకట రమణ, బొజ్జా అశోక్, వై. నాగేశ్వరరావు, బుర్రా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హాకీ ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త కార్యదర్శి గా శ్రవణం రామకృష్ణ



మచిలీపట్నం,ఫిబ్రవరి16,కృష్ణాజిల్లా బ్యూరో.ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి గా మచిలీపట్నం కు చెందిన సీనియర్ హాకీ క్రీడాకారుడు శ్రవణం రామకృష్ణ పరమహంస నియమితులయ్యారు. దీనికి సంబంధించి హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎం.చాణక్య రాజు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రవణం రామకృష్ణ హాకీ కృష్ణా జిల్లాకు రెండుసార్లు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.హాకీ ఆంధ్రప్రదేశ్ కు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఒకసారి పనిచేశారు.ప్రస్తుతం హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవిలో ఉన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధికి శ్రవణం విశేషంగా కృషి చేసారు.అంతే కాకుండా మచిలీపట్నంలో మూడుసార్లు రాష్ట్రస్థాయి హాకీ పోటీలు విజయవంతంగా నిర్వహించారు.అదేవిధంగా నాలుగుసార్లు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి హాకీ క్రీడ ను జిల్లాలో ప్రాచుర్యంలోకి తీసుకు వచ్చారు.అలాగే విద్యార్థుల్లో హాకీ క్రీడ పట్ల ఆసక్తి పెంచేందుకు మచిలీపట్నంలో వేసవి ఉచిత హాకీ శిక్షణా శిబిరాలను అనేకసార్లు ఏర్పాటు చేశారు.ఇక్కడ శిక్షణ పొందిన పలువురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించడం విశేషం.జాతీయ క్రీడ హాకీ కి విశేషంగా ప్రాచుర్యం తీసుకు వస్తున్నందుకు గాను ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు చాణక్య రాజు ప్రకటించారు.కాగా శ్రవణం రామకృష్ణ కు సంయుక్త కార్యదర్శి గా పదవి రావటం పట్ల పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# మండలి ఎన్నికల్లో విజయం సాధిద్దాం: మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం,ఫిబ్రవరి16,కృష్ణాజిల్లా బ్యూరో.రాష్ట్రంలో జరుగనున్న మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టిడిపి,జెనసేనా,బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆదివారం మచిలీపట్నంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని చెప్పారు. విద్యావంతులు,ఉన్నత మైన వ్యక్తులు పట్టభద్రులుగా గెలుస్తే రాష్ట్ర అభివృద్ధికి తొడ్పాటు అందిస్తారని అన్నారు. వై.సి.పి పాలనలో ఎంత అరాచకం నడిచిందో అందరికీ తెలిసిందే నని అన్నారు.రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని విమర్శించారు.రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయటమే కాకుండా ,ఆటవిక రాజ్యంగా మార్చారని ఆరోపించారు.కేంద్రం సహాయంతో ఇప్పుడిప్పుడే ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు తీసుకు వస్తున్నారని చెప్పారు.ఇటు వంటి తరుణంలో మండలి ఎన్నికల్లో అరాచక వాదులు గెలవకుండా కూటమి నిలబెట్టిన అభ్యర్థులు ను గెలిపిద్దామని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్,శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్,యార్ల గడ్డ వెంకట్రావు,ఆర్.టీ.సి.రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ,టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్య,వెని గండ్ల రాము, బూరగడ్డ వేదవ్యాస్,మోటమర్రి బాబా ప్రసాద్,పలువురు టీడీపీ,జెనసేనా,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మచిలీపట్నం నుండి కుంభమేళాకు బయలు దేరిన ప్రత్యేక రైలు



మచిలీపట్నం,ఫిబ్రవరి16,నిజం కృష్ణా జిల్లా బ్యూరో.ఉత్తరప్రదేశ్ లో జరుగుతున్న కుంభమేళాకు వేసిన ప్రత్యేక రైలు ఆదివారం మచిలీపట్నం నుండి బయలుదేరింది.ఈ రైలును బిజెపి,వి. హెచ్.పి నాయకులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 144 సంవత్సరాల తరువాత వచ్చిన మహా కుంభమేళాకు వెళ్ళటం ఎంతో అదృష్టమని అన్నారు.పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలలనుంచి కోట్లాది మంది భక్తులు తరలి వస్తున్నారని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో పవిత్రంగా కుంభమేళా ను నిర్వహిస్తున్నారని కొనియాడారు.బందరు నుండి భక్తుల కోసం ప్రత్యేకంగా రైలు వేసినందుకు కేంద్ర రైల్వే శాఖామంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంతం వెంకట గజేంద్ర,ఘంటా సతీష్ కుమార్, ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి,వన్నెం దుర్గ,పులవర్తి శ్రీను,రామారావు,వి. హెచ్.పి నాయకులు బూరగడ్డ శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని మించిన తనయుడు అతడే రాకేష్ వర్మ



బాపట్ల (నిజ%శీ%చెపుతాం)బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అంటే సేవ, అభివృద్ధి ప్రదాత.ఎమ్మెల్యే కంటే ముందుగా వేగేశనఫౌండేషన్ తరపున,తన పరిశ్రమల ద్వారా ఎంతోమందికి సుపరిచితులు. సేవా కార్యక్రమాలు చేయడంలో ఆ చేయి కొదవలేదు అలాంటి ఆయన కుమారుడు రాకేష్ వర్మ తండ్రి రాజకీయాల్లో వచ్చిన తర్వాత అటు వ్యాపారపరంగా కానీ ,ఇటు వేగశన ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలు గాని తనదైన శైలిలో తండ్రికి మించి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడటంలో అతిశయోక్తి లేదు .ఎవరికైనా అనారోగ్యం పరంగా కానీ , పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ , గుడి నిర్మాణాల్లో సహాయం కానీ తనదైన రీతిలో తండ్రిని మించి చేస్తున్నాడనటంలో అతిశయోక్తి లేదు. వేగశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి, బాపట్ల జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరమును రాకేష్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించటం, వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ పట్ల, వృద్ధుల పట్ల అతడు చూపించిన ఆప్యాయత వచ్చిన ప్రతివారు తండ్రిని మించిన తనయుడుని వచ్చిన వారు మాట్లాడు జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు , ప్రజలు పాల్గొనడం జరిగింది

## రెంటాల సోమయ్య పార్థివ దేహానికినివాళులర్పించిన దగ్గుపాటి బాబురావు

హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 నిజం చెపుతా న్యూస్ హుజూర్ నగర్ పట్టణం గోవిందపురం చెందిన రిటైర్డ్ రెవిన్యూ అటెండర్ రెంటాల సోమయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు పార్థిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ సోమయ్య లేని లోటు చాలా బాధాకరమని, కుటుంబానికి మాలమానాడు అండగా ఉంటుందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి అని భగవంతున్ని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు దగ్గుపాటి బాబురావు తెలిపారు లిఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ రాష్ట్ర నాయకులు, ఇట్టి మల్ల శీను, ఇట్టి మల్ల బెంజిమెన్, పోతల జ్ఞానయ్య, గొట్టిముక్కల రాములు, మాజీ కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ జైలు,బొలెద్దు నారాయణ, దాసరి రాములు, పాశం కోటమ్మ, పాశం నరసింహారావు, బొల్లెద్దు అంబేద్కర్ ఉండేటి కిషోర్, ఉండేటి బాబు, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## అపర భగీరధులు ఉత్తమ్ పద్మావతీ గార్లకు కృతజ్ఞతలు



కోదాడ న్యూస్ మోతే, ఫిబ్రవరి 16 ( నిజం చెబుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలంలో పాలేరు వాగుకి అనుకోని ఉన్న గ్రామాలకు రైతుల పంటలకు నీళ్లు సరిపడ లేక పంట పొలాలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్న సందర్బంలో రైతులు అందరు కలిసి విన్నపించుకోగ మన ప్రియతమ నాయకులు రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు గౌ.శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మరియు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి ద్రుష్టికి తీసుకపోగా వారు వెంటనే స్పందించి వారు సంబందిత అధికారులతో మాట్లాడి మోతె మండలంలోని వివిధ గ్రామాలకు నీటి సదుపాయం కలిపించి పంట పొలాలను కాపాడిన అపర భగీరదులు ఉత్తమ్ పద్మావతి గార్ల చిత్రపటానికి కూడలి గ్రామ ప్రజలు, రైతులు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి వారికీ మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు, ఉత్తమ్ పద్మావతి గార్ల సహకారంతో మరో రెండు, మూడు రోజుల్లో 36 ఎల్-22 ఎల్ కూడా కాలువల ద్వార మండలంలోని మిగతా గ్రామాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఎకరాకు నీటి సదుపాయం కలుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా వీర, సోషల్ మీడియా మోతె మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, మాజీ సర్పంచ్ ఇసరం ఇందిరా, మాజీ ఎంపీటీసీ పొట్ట, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీరామచారి, ప్రభాకర్ రావు, కిషన్, మల్సూర్, రవి, మధు, సామ నాయక్, యల్లయ్య, గుర్వయ్య, రామచంద్రు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత విగ్రహాన్ని తొలగించిన దుండగులపై కేసు నమోదు చేయాలి

తుంగతుర్తి ఫిబ్రవరి 17 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద హైదరాబాద్ లో బాచుపల్లి ప్రగతి నగర్ లో వాసవి మాత విగ్రహాన్ని తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ విగ్రహాన్ని తొలగించడం దారుణమని, విగ్రహాన్ని యథావిధిగా ఏర్పాటుచేసి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్ కోశాధికారి బుద్ధ నాగయ్య మా శెట్టి వెంకన్న ఈగల లక్ష్మయ్య తాళ్లపల్లి సోమన్న తల్లాడ నారాయణ తల్లాడ శ్రీహరి ఓరుగంటి సుభాష్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార



హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 నిజం చెపుతాం న్యూస్ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో అభ్యర్థి పూల రవీందర్ ఆదివారం రోజు హుజూర్ నగర్ పట్టణంలోఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు బరిలో ఉన్నానని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదించి అనేక సమస్యలు సాధించానని, తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్గా వ్యవహరించి సకల జనుల సమ్మె లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించానని పేర్కొన్నారు. రెండుసార్లు ప్రభుత్వంతో చర్చించి ముఖ్య మంత్రి గారిని మెప్పించి మెరుగైన పిఆర్సి ఇప్పించడంలో కీలక భూమిక పోషించానని, గత ఆరు సంవత్సరాల క్రితమే పండిట్ పీఈటీల అబ్రిగ్రేడేషన్ జీవోలు సాధించానని కొంతమంది సంఘ బాధ్యులు జీర్ణించుకోలేక కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని కోర్టు కేసు వేకెట్ చేయించి పండిత్ , పి ఈ టి లకు పదోన్నతులు కల్పించడంలో నా వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేయు మహిళా సి ఆర్ టి లకు 12 నెలల వేతనాలు , ప్రసూతి సెలవులు కేంద్రమంత్రి జగదేకర్ను ఒప్పించి ఇప్పించానని రాష్ట్ర ప్రభుత్వం కు ప్రాతినిధ్యం చేసి 30% కాంట్రాక్టు ఉద్యోగులకు ఫిట్మెంట్ ఇప్పించానని, ఈ మధ్యకాలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలుచైల్డ్ కేర్ లివ్, ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి కి ప్రాతినిధ్యం చేసి ఒప్పించానని త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. బహుజన ఉపాధ్యాయుల మరియు బలపరిచిన సంఘాల మద్దతుతో ప్రచారంలో ముందుకు పోతున్నానని ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు నిన్ను ఇంకా ముందుకు తీసుకు వెళుతుందని శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన తదుపరి సర్వీస్ రూల్స్ ల సాధన, మెరుగైన పిఆర్సి ఇప్పించడం, కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇప్పించడం, గురుకులాల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పని వేళలు మార్చడం, హెల్త్ కార్డులు ఇప్పించడం, 010 పద్దు కింద వేతనాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని, పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బండోని గూడా గ్రామంలో మల్లన్న స్వామి కళ్యాణం



**- హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 16 మల్లన్న మల్లన్న మల్లన్న నీకు కోటి కోటి దండాలు మల్లన్న దయగల దేవుడవు మల్లన్న అంటూ భక్తులు మల్లన్న స్వామిని ఆరాధించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం బండోని గూడా గ్రామంలో మల్లన్న స్వామి ఆలయ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ ఇంకా షాద్ నగర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులను పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల అధ్యక్షుడు నర్సింహ యాదవ్, పురుషోత్తం రెడ్డి తుపాకుల శేఖర్ ముదిరాజ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు గ్రామ పెద్దలు బుచ్చయ్య పాండు తదితరులు పాల్గొన్నారు..

# సంతలో రైతుల సౌకర్యాల కల్పనకు కృషి చైర్ పర్సన్

**- సంతలో పోలీసు పిసి వసూలు చేస్తున్నారంటూ రైతులు**
**- పశువులను తీసుకొని వస్తున్న వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ రైతులు ఆవేదన**
**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశానుసారం రైతుల సమస్యలను తెలుసుకుంటాను**
**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**





కోదాడ న్యూస్, ఫిబ్రవరి 16 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణం కేంద్రంలో గల మన తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్( పశువుల సంత) గా పేరుపొందిన కోదాడ వ్యవసాయ మార్కెట్లో రైతులకు కావలసిన సౌకర్యాలకు కృషి చేస్తున్నట్లు కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించి వారు రైతులను స్వయంగా కలసి వారి యొక్క స్థితిగతులు మరియు జరుగుతున్న సమస్యలను తెలుసుకొని రైతులతో మాట్లాడడం జరిగినది. వారు మాట్లాడుతూ శనివారం మరియు ఆదివారాలలో పశువుల సంతలో జరిగే పశువుల క్రయ,విక్రయాలు స్వేచ్ఛగా, నిర్భయంగా వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. మార్కెట్ యార్డులో తాగు నీరుతో పాటు పశువులకు, వ్యాపారస్తులకు, రైతులకు మంచి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కోదాడ సంతలో జరుగుతున్న, సమస్యలపై సుదీర్ఘ ఆలోచన చేసి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రస్తుతం ఉన్న సమస్యలు మన మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు మన స్థానిక శాసన సభ్యురాలు అయిన మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం మన కోదాడ నియోజకవర్గం ప్రజల కోసం శ్రమిస్తున్న శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. రైతులు, వ్యాపారులు, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వ్యాపారస్తులు రైతులు నేరుగా ప్రశాంతంగా సంతలో వ్యాపారాలు చేసుకోవాలని వారు కోరారు. రైతులు సంతకు వచ్చి పశువులను కొనుక్కొని వెళ్లే సమయంలో కొంతమంది ప్రవేట్ వ్యక్తులు గేటు వద్ద పోలీస్ పిసి వసూలు చేస్తున్నారని రైతులు చైర్పర్సన్ కు విన్నవించుకున్నారు. అంతేకాకుండా ఆంధ్రా మరియు ఇతర గ్రామాల నుండి పశువులను వాహనాలలో సంతకు తీసుకొచ్చే సమయంలో పోలీసులు ఆపి ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు చైర్పర్సన్ వద్ద వాపోయారు. చైర్ పర్సన్ వెంటనే స్పందించి మరోసారి ఈ సమస్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ పోలంపల్లి వెంకటేశ్వర్లు, సెక్రెటరీ రాహుల్, సిబ్బంది, ప్రజలు రైతులు తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ప్రధాన కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అడహాక్ కమిటీ సభ్యులు సభ్యులు ఏ మధు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించి సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి శ్రీ స్వాముల రామిరెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగింది. అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నామా నరసింహారావువైస్ ప్రెసిడెంట్లుగా శెట్టి రామచంద్రరావు, రామకోటి, కోటయ్య,.లింగయ్య, ఇంద్రారెడ్డి ట్రెజరర్ గా ఎం సైదులు జాయింట్ సెక్రటరీలుగా %ా%. శ్రీనివాస్ రెడ్డి రమేష్ బాబు, డి రాజు, సిహెచ్ మణికుమార్, కే ప్రదీప్ కుమార్ లు మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల అధ్యక్షులు మరియు కార్యదర్శులు 38 మంది పాల్గొని పూర్తి మద్దతు అందజేశారు. నూతన అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న 23 మండలాల అధ్యక్షులు మరియు కార్యదర్శులకు ధన్యవాదములు తెలియజేస్తూ జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడాకారులను దేశంలో ఉన్నతంగా తీర్చిదిద్దుతామని మరియు ప్రో కబడ్డీ ఆడే విధంగా తీర్చిదిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు వేనేపల్లి శ్రీనివాసరావు మంగయ్య శంభు లింగం వెంకటరెడ్డి సీనియర్ అడ్వకేట్ బాలకృష్ణ ఎస్ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా పవలింపు సేవ

హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 నిజం చెపుతాం న్యూస్ స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పవళింపు సేవ కన్నుల పండుగగా జరిగింది. దేవాలయంలో రైతు మహిలా భక్తులచే నిర్మించబడిన అద్దాల మండపంలో ఆదివారం ఇట్టి సేవ జరిగింది. సీతారామచంద్రస్వామివారిని ఊయలపై వేంచేసి షోడష ఉపచార పూజలను అర్చకులు నిర్వహించారు. సప్తస్వర శ్రీనివాస భజన మండలి కళాకారులు ఎం. దామోదరా చార్యులు, కంబాల శ్రీనివాస్, వెంకట రామయ్య పాడిన సాంప్రదాయ కీర్తనలు శ్రోతలను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా గంధము పూయరుగా, కృష్ణమ్మ గోపాల బాల కీర్తనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇట్టి సందర్భంగా అద్దాల మండపాన్ని పూలతో, పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ గుజ్జుల కొండా రెడ్డి, అర్చకులు మురళీ కృష్ణమా చార్యులు, భాస్కరా చార్యులు, నరసింహ చార్యులు, ఈశ్వర చారి, కోటా సూర్య ప్రకాష్ రావు, గుండా రమేష్, అశోక్ మహిళలు పిచ్చమ్మ, భారతమ్మ, వంకాయ పద్మ, వెన్న పద్మ మొదలగు వారు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# స్వయంభు శివాలయంలో కమిటీ సభ్యుల ప్రత్యేక సమావేశం



మాడ్గుల ఫిబ్రవరి 16 ( నిజం చెవుతాం): మాడ్గుల మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద మాడ్గుల స్వయంభు శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు. ఈ సమావేశంలో ఈనెల 26న శివరాత్రి సందర్భంగా స్వయంబు శివాలయంలో ఏర్పాటు చేసే కార్యక్రమాలపై చర్చించారు. మహాశివరాత్రి సందర్భంగా స్వయంభు శివాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కొరకు వసతులు కల్పించాలని స్వయంభు శివాలయం చైర్మన్ మనోహర్ రెడ్డి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కళ్ళు భూపాల్ రెడ్డి, ఇటికాల సుధాకర్ రెడ్డి,బత్తుల శ్రీనివాస్ రెడ్డి,బత్తుల వెంకటరెడ్డి,బత్తుల పర్వత్ రెడ్డి,కర్ణం మధుకర్ రెడ్డి,మాడ్గుల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి పాండు గౌడ్, కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,సూదిని శ్రావణ్ రెడ్డి, బాబు రెడ్డి, హుస్సేన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బట్టి విక్రమార్క



ముదిగొండ , ఫిబ్రవరి 16 నిజం చెపుతాం: గంధసిరి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికిన ముదిగొండ మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలుమాజీ ఎంపీపీ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం మట్ట జనార్దన్ రెడ్డి–రమాదేవి దంపతుల కుమారుడు గోపీనాథ్ రెడ్డి–చందన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మట్ట రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ పౌండేషన్ టీం



తల్లాడ ఫిబ్రవరి 15 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ స్టేట్ హైదరాబాద్ కూకట్పల్లి హౌసింగ్ బోర్డు లో హై స్కూల్ హాస్పిటల్ అందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది అదేవిధంగా ఈరోజు కూకట్పల్లిలో మానవ హక్కులపై చట్టాలపై అవగాహన చేసేటందుకు ముందుకు వస్తున్నటువంటి పి ద్రాక్షాయిని ఈరోజు అధికారులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు పెద్దలు సమక్షంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఐడి కార్డును తీసుకొనుచు మరియు ప్రమాణ స్వీకారం చేసినారు యొక్క ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనిమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ నేషనల్ కోఆర్డినేటర్ అండ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేళ్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ఎం ఝాన్సీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ ద్రాక్షాయిని మరియు వరంగల్ ప్రెసిడెంట్ స్వప్న వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ సిహెచ్ మమత మరియు కే శ్రీనివాసరావు బాలాజీ స్వప్న ఉమా లక్ష్మి కవిత వంశి తదితరులు పాల్గొనడం జరిగిన

# జూలూరుపాడుమండల కేంద్రంలో నూతనంగా ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఫిబ్రవరి 16 ( నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల కేంద్రంలో నూతనంగా ప్రెస్ క్లబ్ 2 కార్యాలయాన్ని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేకపోవడం ఈరోజు నూతనంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించటం మండలప్రజలకు ఉన్నటువంటి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తూ అందరి ఆదరణ పొందుతూ ముందుకు సాగాలని కోరుకుంటున్నానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి,సిపిఎం పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య వీరభద్రం,మధుసూదన్ రావు,బాలాజీ, రాంబాబు,నరసింహారావు ప్రెస్ కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వీరు నాయక్, ఉపాధ్యక్షులుకంచెపోగు నరసింహారావు,కార్యదర్శి భూక్య రమేష్,దోమలపల్లి గోపి నాయుడు,చేపల మడుగు నరసింహారావు,భూక్యా శంకర్ బానోత్ రమేష్ భూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీ బాల రామున్ని దర్శించుకున్న ఆర్యవైశ్య సంఘం...



గండిపేట్, ఫిబ్రవరి 16 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీ బాల రామున్ని దర్శించుకున్నారు. మహా కుంభ మేళ పురస్కరించుకుని ఈ నెల 9వ తేదీన లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రెండు బస్సులలో భక్తులు తరలి వెళ్లారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విప్పు మత్తూర్, రెడ్డిశెట్టి కృష్ణమూర్తి, కంచర్ల వెంకటేష్ గుప్తా, భీమిశెట్టి, దశరథం, వేముల రాములు, మలిపెద్ది రాములయ్య, సత్యం, శంకర్, కార్తీక్, ముప్పిడి రాజేష్, ఆకారం నరసింహులు, సీనియర్ పాత్రికేయులు సదానంద్ ప్రసాద్ తివారి, మల్లికార్జున్ రెడ్డి, కౌకుంట్ల వినయ్, మంచి కంటి నర్సింలు, రవికంటి కిషన్ గుప్తా, అమరవాది నరేష్, బచ్చు సంతోష్ ల తోపాటు సభ్యులు అయోధ్య శ్రీ బాల రాముని దర్శించుకున్నారు.



# ఎ క్యూబ్ టెక్నిక్ పాటిస్తే విజయం మీదే...

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**
**- ఆశయాన్ని ఆచరిస్తేనే ప్రజా విశ్వాసం**
**- మార్పు కోసం పోరాడేవారికి ఓర్పు కావాలి**

బోనకల్, ఫిబ్రవరి 16: నిజం చెపుతా%శీ%:ఎ క్యూబ్ టెక్నిక్ పాటిస్తే విజయం మీదేనని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన ఆశయం – ఆచరణ అనే అంశంపై మాట్లాడుతూ టన్నుల కొద్దీ మాటల కన్నా అర ఔన్స్ ఆచరణకే ఎక్కువ విలువ ఉంటుందన్నారు. నూతన సమాజం నిర్మించడమనే ఆశయం కోసం పోరాడేవారికి ఓర్పు కావాలన్నారు. ఎ క్యూబ్ టెక్నిక్ పాటిస్తే ప్రతి ఒక్కరూ ఓర్పు, సహనం అలవరచుకోవచ్చున్నారు. ఏక్సెప్ట్ చేయడం, అడ్జెస్ట్ కావడం, ఏక్షన్ లోకి దిగడం అనేవి బలవంతంగా కాకుండా ఇష్టపూర్వకంగా జరగాలన్నారు. బలవంతం ఎప్పటికీ ఫలవంతం కాదన్నారు. అలవాటు అనేది నేర్పడం, నేర్చుకోవడం,కాలమాన పరిస్తితుల ప్రభావం వల్ల



ఏర్పడుతుందన్నారు. సాధన చేస్తే అలవాటు చేసుకోవడం, మార్చుకోవడం సాధ్యం అవుతుందని చెప్పారు. చెడ్డ అలవాటు మానడం, ఆ స్థానంలో కొత్త అలవాట్లను చేర్చడం ద్వారా ఆశయం కోసం ఆచరణలో ఆదర్శంగా ఉంటే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. ఆశయానికి ఆమడదూరంలో ఆచరణ ఉంటే ప్రజలు నమ్మరన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోతే విజయం సాధించలేరన్నారు. ప్రతి రోజూ పనులను, ఆలోచనలను వ్రాసుకోవడం, రివ్యూ చేసుకోవడం ద్వారా



వ్యక్తిగత పని విధానంలో గొప్ప మార్పు తీసుకురావచ్చున్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు తేనె వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ నాయకులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, చలమల హరికిషన్ రావు, జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, రాజ్యం, అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు, చలమల అజయ్ కుమార్, కొండేటి అప్పారావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండను ఆపాలి

**- ఆపరేషన్ కాగర్ నిలిపి వేయాలి,**
**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నేత ఎం గిరి**

బోనకల్, ఫిబ్రవరి 16. నిజం చెపుతాం: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో , ఆదివారం గోవిందపురంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఎం గిరి,మాట్లాడుతూ, దేశ ప్రజల ఆస్తులైన అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే మోడీ సర్కార్ విధానాలను వ్యతిరేకించాలని ఈనెల 9, తారీఖున బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అడవి ప్రాంతంలో ,ఆదివాసి ప్రజలను మావోయిస్టు పేరుతో ఎన్కౌంటర్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం గ్రామ సమస్య మీద పంచాయతీ ఉంటే మాట్లాడుకోవడానికి గుంపుగా వెళ్లిన అమాయక ఆదివాసి ప్రజలను భద్రత దళాలు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చిచంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఆపరేషన్ కగార్ పేరుతో అనేకమంది అమాయక ప్రజలను పార్టీకి ఎటువంటి సంబంధం వ్యక్తులను ఎన్కౌంటర్ పేరుతో చంపటం సరైంది కాదని ఇదంతా దేశ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు మద్యభారతంలో లభ్యమయ్యే అనేక రకాల ప్రకృతి సంపదను కట్టబెట్టేందుకే పరిశ్రమలు ప్రాజెక్టుల పేరుతో ఆదివాసి గ్రామాలను ప్రజలను విస్తాపనకు గురిచేసి అడవి నుండి తరిమే కుట్రలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. అడవి ప్రాంతాల్లో నెలకొల్పుతున్న సైనిక క్యాంపులను ఎత్తివేయాలని డబల్ ఇంజన్ సర్కార్ చతిస్గడ్ లో జరుపుతున్న మారణకాండను ఆపాలని 5,6, షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీల హననంపై రాష్ట్రపతి గవర్నర్ తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,ఎన్కౌంటర్ హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు సతీష్ రవి ఉపేందర్



తదితరులు పాల్గొన్నారు,పి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు, పాల్గొన్నారు

# ఆర్మీ జవాన్ బూదాల మనోజ్ కేసు నమోదు

**- గైర్హాజరు -ఆర్మీ డిజెర్టర్గా మారిన మనోజ్!**
**- లైంగిక వేధింపులు, క్రిమినల్ కేసుల నేపథ్యం!**
**- చింతకాని స్టేషన్లో దాడి - అట్రాసిటీ కేసు నమోదు!**
**- సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు పోలీసుల హెచ్చరిక!**
**- చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు వైరా ఏసీపీ స్పష్టీకరణ!**

ఖమ్మం, ఫిబ్రవరి 15,నిజం చెపుతా%శీ%:ఆర్మీ విధులు ప్రతి భారతీయుడికి గర్వకారణం. కానీ, కొన్ని సందర్భాల్లో కొందరు వ్యక్తులు విధుల నుంచి తప్పించుకోవటమే కాకుండా, వివిధ నేరాల్లో మునిగిపోవడం ఆందోళన కలిగించే విషయం. ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న బూదాల మనోజ్ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విధులకు హాజరుకాకుండా పారిపోయిన ఈ ఆర్మీ జవాన్పై రక్షణ శాఖ డిజెర్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. పైగా, అతని పై పలుమార్లు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇలాంటి వ్యక్తిపై దాడి జరిగిన ఘటన మరో చర్చనీయాంశం. చివరకు, పోలీసుల పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన 'వ్యవహరించిన తీరు మరింత వివాదాస్పదంగా మారింది.

## ఆర్మీ విధులకు గైర్ హాజరు...

వైరా ఏసీపీ కార్యాలయం ప్రకారం, బూదాల మనోజ్ అనే వ్యక్తి ఆర్మీ విధులకు హాజరు కాకుండా పారిపోయాడు. అతనిపై ఆర్మీ అధికారులు డిజెర్టర్గా గుర్తించి, అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేశారు. ఫిబ్రవరి 14న, వైరా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్లోని ఆర్మీ హెడ్క్వార్టర్స్కు అప్పగించారు. ఇదే ఘటన గతంలోనూ జరిగింది. అప్పటికీ అతను విధులకు హాజరుకాకుండా మళ్లీ తప్పించుకున్నాడని పోలీసులు వెల్లడించారు.



## లైంగిక వేధింపుల ఆరోపణలు!..

ఆర్మీ విధుల నుంచి తప్పించుకోవడం ఒక్కటే కాదు, బూదాల మనోజ్పై పలువురు ఫిర్యాదులు కూడా నమోదయ్యాయి. ఒక యువతిని లైంగికంగా వేధించిన కేసు, భార్యను హింసించిన కేసులతో పాటు మరికొన్ని క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. అతని ఆచరణ శైలిని పరిశీలిస్తే, ఇది కేవలం విధుల నుంచి తప్పించుకోవటమే కాదు, చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటున్న ఒక వ్యక్తి చర్యలుగా పోలీసులు పేర్కొన్నారు.

## అట్రాసిటీ కేసు నమోదు!..

ఇది ఇలా ఉండగా, చింతకాని పోలీస్ స్టేషన్లో జరిగిన మరో ఘటన మరో వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చింది. నాగులవంచ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన దాడి కేసులో నిందితుడిగా విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్కు వచ్చిన బూదాల మనోజ్పై అక్కడే కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనపై మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పోలీసులపై అసత్య ఆరోపణలు...

చట్టాన్ని తప్పించుకునే ప్రతి ఒక్కరూ పోలీసులపై అసత్య ఆరోపణలు చేయడం కొత్త విషయం కాదు. ఇదే విధంగా బూదాల మనోజ్ కూడా పోలీసుల పై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిజమైన విషయాలను దాచిపెడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, పోలీసులు పూర్తిగా నిష్పక్షపాతంగా విచారణ కొనసాగిస్తున్నప్పటికీ, అతను కావాలనే అర్థరహిత ఆరోపణలు చేస్తూ పోలీసుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నట్లు వైరా ఏసీపీ పేర్కొన్నారు.

## చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు..

విద్యుత్తు వంటి ప్రభుత్వ సేవల నుంచి ఆర్మీ విధులు వరకూ, సమాజానికి సేవ చేయాల్సిన వ్యక్తి ఇలా నేరపథంలోకి వెళ్లడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. దీనిపై పోలీసులు స్పందిస్తూ, "చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించం. ఎవరైనా సమాజాన్ని మభ్యపెట్టేలా వ్యవహరిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు..

# శిరస్త్రాణం తప్పకుండా ధరించాలి. ఏఎస్ఐ. ఆంజనేయులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ సావర్కర్ చౌరస్తాలో శుక్రవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు శిరస్త్రాణం తప్పకుండా ధరించాలన్నారు. కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదు అని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపరాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను ఎక్కించుకోరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఎస్ఐ ఆంజనేయులు కోరారు.

# నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు: కేటీఆర్

తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ రెడ్డి సర్కారులో చలనం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. గత మూడు నెలలుగా ఈ తంతు జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాల్లో ప్రతి బొట్టును కూపాడుకుంటూ బీడు భూములను సస్యశ్యామలంగా మార్చారని... కానీ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే పంట పలాలను బీడుగా మార్చేసిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన తెలంగాణ ఏర్పడిందని... అలాంటి రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అన్నింటినీ రేవంత్ సర్కారు నాశనం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కృష్ణా జలాల నుంచి 646 టీఎంసీల నీటిని వినియోగించుకున్నా, కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం వెలిబుచ్చారు.

## శిరస్త్రాణం తప్పకుండా ధరించాలి. ఏఎస్ఐ. ఆంజనేయులు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ సావర్కర్ చౌరస్తాలో శుక్రవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు శిరస్త్రాణం తప్పకుండా ధరించాలన్నారు. కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదు అని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపరాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను ఎక్కించుకోరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఎస్ఐ ఆంజనేయులు కోరారు.

## రవాణా శాఖ మంత్రినీ కలిసిన జిల్లా ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ ముదిరాజ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( నిజం న్యూస్)హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను జిల్లా ఆర్టిఏ బోర్డు మెంబర్ పోషల్ రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మంత్రితో కలిసి గంటసేపు జిల్లా విధివిధానాల గురించి చర్చించామన్నారు. నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఆర్టీవో ఆఫీస్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. జిల్లాలో రవాణా శాఖకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే జిల్లా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి తన వంతు కృషి చేయాలని ఆదేశించారన్నారు.

# గ్రామ ప్రజలకు ఉచితంగా అంబులెన్స్ సేవలు








హుజూర్ నగర్, ఫిబ్రవరి16,(నిజం చెపుతాం) హుజూర్ నగర్ మండలం వేపల సింగరం గ్రామంలో మాజీ సీఎం, కేసీఆర్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా గ్రామ ప్రజలకు ఉచితంగా అంబులెన్స్ సేవలు అందించే విధంగా మాజీ సర్పంచ్ అన్నం శిరీష కొండారెడ్డి సమక్షంలో నూతన అంబులెన్స్ ని ప్రారంభించిన మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.. పాల్గొన్న హుజూర్ నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి... బిఆర్ఎస్ పార్టీ నాయకులు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ పోరాటం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని..పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనదేనని అన్నారు..ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక కేసీఆర్ జపం చేస్తున్నారని అన్నారు.... ఏ మీటింగ్ పెట్టిన ఏ ప్రెస్ మీట్ లో కూర్చున్న కేసీఆర్ కేసీఆర్ కేసీఆర్ అంటూ జపం చేస్తున్నారని అన్నారు...కనీసం ప్రజలకి అభివృద్ధి పథకాలు ఎలా అందించాలో కూడా అవగాహన లేని వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి.... అడిగితే అరెస్టులు ప్రశ్నిస్తే కేసులు.... ఇది రేవంత్ రెడ్డి నమ్ముకున్న సిద్ధాంతం...19వ తారీకు జరుగుతున్న మీటింగు బిఆర్ఎస్ శ్రేణులకు దశ దిశను నిర్దేశిస్తుంది....బీసీ కులగణనతో బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది...బీసీ కులగణనతో బీసీలకు అన్యాయం జరుగుతుంది... కులగానానికి వెళుతుంటే ప్రజలే వ్యతిరేకిస్తున్నారని స్వయంగా మంత్రులే చెబుతున్నారని అన్నారు..ప్రజలందరూ కూడా మళ్లీ బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు..గతంలో సీఎం గా కేసీఆర్ ఉన్నపడి.. దేశం మొత్తం కూడా తెలంగాణ రాష్ట్రం వైపే చూసేదని అభివృద్ధి కూడా ఆ విధంగా జరిగిందని అన్నారు.... ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి గా ఉన్న తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ డ్యామేజ్ అవుతుంది...

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఫిబ్రవరి 16(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నేడు 17/02/2025 రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుచున్నది. కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.భారత రాష్ట్ర సమితి నారాయణఖేడ్ నియోజకవర్గం.



# సిపిఐ పార్టీ వర్టూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ సింగిరెడ్డి దామోదర్ రెడ్డి గారి సంతాప సభ ఏర్పాటు

**- కామ్రేడ్ సింగిరెడ్డి దామోదర్ రెడ్డి గారి స్థూపానికి పూల మాలలు వేసి ఆవిష్కరించిన...**
**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లగాని సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ**
**- కామ్రేడ్స్ గట్టికొప్పుల లింగయ్య,దామోదర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి గారి నాయకత్వంలో నిరుపేద బిడ్డల కోసం చేసిన భూ పోరాటం ఎప్పటికీ మరువలేం..**
**-వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు,వారి - ఆశయాలను మండల సమితి,గ్రామ శాఖ కలిసి ముందుకు తీసుకువెళ్దాం..**

మోటకొండూరు: ఫిబ్రవరి 16(నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మోటకొండూరు మండల సమితి మరియు వర్టూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వర్టూరు గ్రామానికి చెందిన కామ్రేడ్ సింగిరెడ్డి దామోదర్ రెడ్డి గారి సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది. దానితో పాటు దామోదర్ రెడ్డి గారి స్తూపాన్ని ఆవిష్కరించడము జరిగింది. ఆదివారం రోజు మండలంలో వర్టూర్ గ్రామంలో దామోదర్ రెడ్డి గారి సంతాప సభను కామ్రేడ్ సుదగాని వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లగాని సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ పాల్గొని దామోదర్ రెడ్డి గారి స్థూపాని బొల్లగాని సత్యనారాయణ,పూలమాలేసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కళ్లెం కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లగాని సత్యనారాయణ సంయుక్తంగా మాట్లాడుతూ...దామోదర్ రెడ్డి గారు వర్టూరు గ్రామంలో పార్టీ క్రియశీల సభ్యత్వం పొంది యాదగిరిగుట్ట మండలంలోని వర్టూరు గ్రామం ఉన్నప్పుడు క్రియేసిలగా గట్టికొప్పుల లింగయ్య,దామోదర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి నాయకత్వంలో వర్టూరు గ్రామంలో భూమిని నిరుపేదల కోసం చింతల గడ్డ ప్రభుత్వ భూమిపై పోరాటం చేసి ఇల్లు లేని నీరు పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసిన నాయకత్వంలో దామోదర్ రెడ్డి గారు కూడా ఉన్నారని ఆయన ఆశయాలు కమ్యూనిస్టు పార్టీ ఆయన మరణించడం వల్ల ఆయన లేని కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటుగా మారింది అదేవిధంగా దామోదర్ రెడ్డి గారి ఆశయాలను వట్టూరు గ్రామ శాఖతో పాటు మండల సమితి కలసి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు పల్లె



వెంకన్న,ఆలేటి బాలరాజు,బీరకాయల మల్లేష్,నల్ల రాములు,పల్లె శీను,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండోమాజీ వైస్,చైర్మన్ బైరోజు వెంకటాచారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నెమ్మని సుబ్రహ్మణ్యం సిపిఐ పార్టీ సీనియర్ కర్రే సిద్ధులు,పల్లె పవన్,గువ్వ వెంకన్న,గట్టికొప్పుల లక్ష్మీనరసయ్య,అమరేందర్,సింగిరెడ్డి నరేందర్ రెడ్డి,నర్సిరెడ్డి,సురేందర్ రెడ్డి,మారవీణ జహంగీర్,యుధవరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరలకు చట్టబద్ధత-కేంద్రం వైఖరి

బడ్జెట్ ప్రవేశ పెట్టబోయే ముందు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వివిధ తరగతుల ప్రతినిధులతో చర్చలు జరపటం ఒక తంతుగా జరుగుతున్నది. అన్ని రోడ్లూ రోమ్‌కే అన్నట్లుగా ఏ పాలక వర్గ పార్టీ చరిత్ర చూసినా గర్వకారణం ఏమీ లేదు. సంపదలలో పెద్ద పీట కార్పొరేట్ శక్తులకే వేస్తున్న కారణంగానే అసమానతలు ఏటేటా పెరుగుతున్నాయి. తంతుగా అయినా బడ్జెట్ చర్చకు రైతు సంఘాలను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించలేదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత, ఇతర అంశాల గురించి పరిశీలించేందుకు 2022 జులైలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇంతవరకు అది ఏం చేసిందో ఎవరికీ తెలియదు. వారు నివేదిక సమర్పించరు. ప్రభుత్వమూ అడగదు. అంతా ఒక నాటకంగా మారింది. ఈ లోగా 2021లో క్షమాపణలు చెప్పి మరీ వెనక్కు తీసుకున్న మూడు సాగు చట్టాలను మరో రూపంలో ముందుకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. దేశంలో భూ కమతాలు పద్నాలుగు కోట్లకు పైగా ఉన్నాయి. వాటిలో 88 శాతం రెండున్నర ఎకరాల లోపు కలిగిన రైతులే ఉన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదంటూ వారందరినీ కార్పొరేట్లకు అప్పగించేందుకు తన బాధ్యతను వదిలించుకొనేందుకు కేంద్రం చూస్తున్నది. ఒకసారి అది జరిగితే రాష్ట్రాలు కూడా అదేబాట పడతాయి. పరిశ్రమలు, వాణిజ్యాలకు అనేక రక్షణలు, రాయితీలు ఉన్నాయి. వాటి మాదిరిగానే తమకూ కల్పించాలని రైతులు కోరటం గొంతెమ్మ కోర్కె కాదు. కనీస మద్దతు ధరను ఒక్క హక్కుగా చట్టబద్ధం చేయాలని కోరుతున్నారు.పారిశ్రామిక ఉత్పత్తులకు, ఎగుమతులకు, దిగుమతులకూ రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం రైతులను ఎందుకు విస్మరిస్తున్నది? పోనీ వ్యవసాయం ఉపాధి కల్పించటం లేదా? పరిశ్రమలు, సేవారంగాల కంటే ఎక్కువ 44 శాతం మందికి కల్పిస్తున్నది. సంఘటితంగా పోరాడే స్థితిలో వారు లేకపోవటం తప్ప మరొకటి కనిపించటం లేదు. మనకు అవసరమైన వంట నూనెల్లో 60 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దానికి ఎన్నో రాయితీలు ఇస్తున్నది ప్రభుత్వం. కానీ ఇక్కడ నూనె గింజలు పండించేవారికి ధరల గురించి ఒక హామీ ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదలివేస్తున్నది. గతేడాది సోయా, ఆవ రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువే పొందారు. మరోవైపున బియ్యం, గోధుమలు, ఉల్లి, పంచదార వంటి వాటి ఎగుమతుల మీద నిషేధం పెట్టి మార్కెట్లో రైతులకు అన్యాయం చేశారు. వినియోగదారులకు మేలు చేయటం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టటం కాదు కదా! ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కంటే తక్కువకు రైతుల నుంచి చెరకును మిల్లులు కొనుగోలు చేయకూడదు (అది గిట్టుబాటు కావటం లేదు). అదే మాదిరి ఇతర పంటలకు ప్రభుత్వం ఎందుకు హామీ ఇవ్వటానికి నిరాకరిస్తున్నది? కనీస వేతన చట్టాన్ని అమలు జరపకపోతే కార్మికులు కోర్టులకు ఎక్కే హక్కు ఉంది, కానీ రైతులకు కనీస మద్దతు ధరలకు అలాంటి అవకాశం లేదు. దాదాపు పదిహేను కోట్ల మంది రైతులు ఉండగా వారిలో తొమ్మిది కోట్ల మందికి ఏటా ఆరు వేల రూపాయలు ఇచ్చి అదే మహాభాగ్యం అని చెబుతున్నది. తప్పుల తడకలతో కూడిన గణాంకాలు (వివిధ సూచికలను ప్రకటించినపుడు ప్రభుత్వమే అలా చెబుతున్నది. ఉదా : దేశ ఆకలి సూచిక) వెల్లడించినదాని ప్రకారం 2004-05లో వ్యవసాయ వాణిజ్య సూచిక 87.72గా ఉన్నది. 2010-11 నాటికి 102.95కు పెరిగింది. దాని ప్రకారం పెట్టుబడుల కంటే పంటల అమ్మకం ద్వారా ఎక్కువ పొందారని భాష్యం చెప్పారు. అదే 2022-23లో ఆ సూచిక 97.21కి పడిపోయింది. అంటే రైతులు పొందుతున్నది తగ్గిపోయింది. అందుకే రైతుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోరుతున్నారు.రద్దు చేసిన మూడు సాగు చట్టాలను మూడు సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన మరో రూపంలో ముందుకు తీసుకురావటం ఆందోళన కలిగించే అంశం. నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీ (నాంప్)ని 2024 నవంబరు 25న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యాన డిసెంబరు 23న దేశమంతటా నిరసన తెలిపారు. అనేక మంది నిపుణులు విమర్శించారు. దాని మీద అభిప్రాయాలు తెలిపేందుకు కేవలం పదిహేను రోజులు మాత్రమే కేంద్రం గడువు ఇచ్చింది. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేవని కాదు, దాన్ని సంస్కరించకూడదని ఎవరూ చెప్పటం లేదు. అయితే ఆ పేరుతో ఇప్పుడున్నదాని కంటే ప్రమాదకరమైన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సంస్థలు సూచించిన పద్ధతిలో సమూల మార్పులు ప్రతిపాదించటం ఆందోళనకరం. దాని ప్రకారం దేశమంతటిని అనుసంధానించే ఒకే మార్కెట్‌ను ఏర్పాటు చేస్తారు. ఇదంతా చిన్న రైతులు, చిన్న వ్యాపారుల ప్రయోజనాల కంటే కార్పొరేట్లకే ప్రాధాన్యత ఇచ్చే వ్యవహారం. రైతులు ముడి సరకును సరఫరా చేసేవారిగా మాత్రమే ఉంటారు. వాటి నుంచి ఉత్పత్తులు తయారు చేయటం, వాణిజ్యం, ఎగుమతి అంతా కార్పొరేట్లదే. ఈ క్రమంలో తేలే మిగులులో రైతుల వాటా గురించి ఎక్కడా స్పష్టత లేదు. అంతే కాదు కనీస మద్దతు ధరలకు ఎలాంటి హామీ ప్రస్తావన కూడా లేదు. అలాంటి ఉద్దేశ్యం ఉంటే ఈ పాటికి కేంద్ర ప్రభుత్వం దాని గురించి ఒక స్పష్టత ఇచ్చి ఉండేది. రైతాంగానికి గరిష్ట ప్రయోజనం, డిజిటల్, పారదర్శకత, జాతీయ మార్కెట్ సమాచారం వంటి పదజాలం ఎంతగా వల్లించినా వాటిని వినియోగించుకొనే అవకాశం ఎంత మంది రైతులకు ఉంటుందన్నది ప్రశ్న. ఇప్పుడు అనేక నియంత్రణలు ఉన్నా వాటిని ఖాతరు చేయకపోవటం, దొడ్డిదారిన ఉల్లంఘిస్తున్న కంపెనీలపై అసలు ఎలాంటి నియంత్రణలు ఉండకూడదని ఈ ప్రతిపాదనల్లో ఉన్నది. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ ఈ